## ఆచార్య యన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

**1. పురస్కారము పేరు:**

అభ్యుదయ రైతులకు రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాలు – 2024-25

**2. పురస్కారముల వ్యవస్థాపకులు:**

ఆచార్య యన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం.

**3. ఉద్దేశ్యము:**

ఆంధ్రప్రదేశ్ లోని అభ్యుదయ రైతుల యొక్క అద్వితీయ వ్యవసాయం లోని నూతన ఆలోచననలకు / ఆవిష్కరణలకు గుర్తింపు ఇవ్వడం.

**4. పురస్కారాల సంఖ్య మరియు తరచుదనం:**

ఉత్తర తీర ప్రాంతం (ఉత్తర తీర మండలం మరియు ఎత్తైన పర్వత గిరిజన మండలము), దక్షిణ తీర ప్రాంతం (కృష్ణ మండలం మరియు గోదావరి మండలం) మరియు రాయలసీమ ప్రాంతం (దక్షిణ మండలం మరియు అత్యల్ప వర్షపాత మండలములలోని అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా ముగ్గురు రైతులకు.

**5. పురస్కారానికి పరిగణనలోనికి తీసుకొనే అంశాలు:**

మొట్టమొదటిసారిగా నూతన ఆలోచనలను / అవిష్కరణలను సమగ్ర వ్యవసాయ విదానం / సమగ్ర పంటల యాజమాన్యం / సమగ్ర పోషక యాజమాన్యం / సమగ్ర సస్య రక్షణ / భూ మరియు నీటి సంరక్షన సాంకేతిక విజ్ఞానం / ఖర్చు తగ్గించే సాంకేతిక విజ్ఞానం / ఖచ్చితత్వ వ్యవసాయం/ప్రకృతి వ్యవసాయం / సేంద్రియ వ్యవసాయం / ఎరువులను నీటి ద్వారా నీటిపారుదల /వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన వ్యవసాయ ఇంజనీరింగ్ సాంకేతిక విజ్ఞానం నందులకు (విత్తటానికి ముందు, నాట్లు వేయుట, కోతకోయుట, కోత తదనంతర నిల్వ సాంకేతిక విజ్ఞానం, విలువ హెచ్చింపు, వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు (అంతర్జాలానికి వస్తు అనుసంధానం ద్వారా ఇతరత్ర), సాంప్రదాయేతర పవన / సూర్య శక్తి వనరుల లాభదాయకమైన వాతావరణ రక్షక దేశవాళీ సాంకేతిక పరిజ్ఞానం వినియోగ పద్ధతులు ప్రవేశపెట్టి మరియు అవలంబించి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసినందులకు.

**6. ఎన్నిక ప్రాతిపదిక:**

రైతుల సేవల వలన ఒనకూడిన లబ్ది:

- నూతన జ్ఞాన సముపార్జన /ఆచరణ పద్ధతులు / యాజమాన్య వ్యూహాలు లేక ఎత్తుగడలు.
- రైతులకు వ్యక్తిగతంగా / సముహపరంగా కాని ఒనకూడిన అదనపు ఆదాయం.
- ఉత్పత్తి కారకాలలో మిగులు.
- సాంకేతికపరమైన అడ్డంకులను అధిగమించడం.
- చీడ పీడల నివారణకు నూతన చర్యలు / పోకడలు.
- నేల మరియు జీవాల ద్వార అదిక ఆదాయం పొందటానికి అనూహ్య మార్పులను చేపట్టడం.

**7. అర్హత ప్రాతిపదిక:**

గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ రైతుల్లో తన ఆచరణలు / నూతన ఆలోచనలవలన ప్రాచుర్యము గడించిన రైతు.

**8. పురస్కారాన్ని అందించే తరచుదనం:**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సంవత్సరానికి ఒకసారి.

**9. పురస్కారానికి ప్రాచుర్య కల్పన:**

విశ్వవిద్యాలయ వెబ్ సైట్: www.angrau.ac.in లో పొందుపరచుట ద్వారా. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు / వ్యవసాయ పరిశోధనా స్థానాలు / కృషి విజ్ఞాన కేంద్రాలు / ఏరువాక కేంద్రాలు / సంస్థాగత కళాశాలలు ( వ్యవసాయ / కళాశాలలు / వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు /ఆహార విజ్ఞాన మరియు సాంకేతిక కళాశాలలు / గృహవిజ్ఞాన కళాశాలలు / ఉన్నత విద్యా కేంద్రం) / డా. వై. ఎస్. ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము/శ్రీ వెంకటేశ్వర పశువిజ్ఞాన విశ్వవిద్యాలయము మరియు అనుబంధ వ్యవసాయ / ఉద్యానవన / పశు విజ్ఞాన శాఖలుద్వారా.

**10. పురస్కార ప్రదానం చేసే ప్రదేశం:**

రాష్ట్ర స్థాయిలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గౌరవ ముఖ్యమంత్రివర్యుల చేతులమీదుగా.

**11 దరఖాస్తుపత్రాల సమర్పణ మరియు ఎంపిక:**

**మూడంచెల విధానంలో దరఖాస్తు పత్రాల ఎంపిక ప్రక్రియ కొన సాగుతుంది**

మొదటి స్థాయిలో రైతులు తమ దగ్గరలో ఉన్న తమ ప్రాంత వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి / పధక సమన్వయకర్త, కృషి విజ్ఞాన్ కేంద్రం / సమన్వయకర్త, ఏరువాకకేంద్రం సమర్పించిన దరఖాస్తుపత్రాలను మొదటగా పరిశీలించాలి. రెండవ స్థాయిలో, తాము పరిశీలించిన మీదట ఎంపిక చేసిని ఐదు (5) దరఖాస్తుపత్రాలను తదుపరి పరిశీలనకై తమ పర్యేవేక్షణాధీకారులైన తమ తమ వ్యవసాయ మండల సహా పరిశోధన సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన స్థానం, వారికీ తదుపరి పరిశీలనకు సిఫారుసు చేసి పంపాలి. ప్రతి సహా పరిశోధన సంచాలకులు తదుపరి పరిశీలన అనంతరం తమవద్దకు వచ్చిన దరఖాస్తులలో మూడు (3) దరఖాస్తుపత్రాలను విశ్వవిద్యాలయానికి పంపాలి. మూడవ స్థాయిలో, విశ్వవిద్యాలయంలో దరఖాస్తుపత్రాలను దీనికై విశ్వవిద్యాలయంచే నియమింపబడ్డ స్థాయి సంఘం ద్వారా చేయబడుతుంది.

**12. దరఖాస్తు పత్రాల పరిశీలనా మరియు నిర్ణాయక విధానం:**

విశ్వవిద్యాలయ ఉపకులపతిచే నియమించబడే విస్తరణ సంచాలకులు, పరిశోధనా సంచాలకులు, వ్యయ నియంత్రణాధికారి, వ్యవసాయ కమీషనర్ మరియు అనుబంధ రంగాల కమీషనర్ / సంచాలకుల ప్రతినిధులు ఐదుగురు సభ్యుల దరఖాస్తు పత్రాల పరిశీలనా మరియు నిర్ణాయక సంఘం ద్వారా చేపట్టబడుతుంది.

**13. పురస్కార ప్రధానం:**

విజేతలైన రైతుమహాశయులైన ప్రతి ఒక్కరికి ప్రశంసాపూర్వక పత్రం తోపాటు ద్రువీకరణ పత్రం మరియు 5, 000/ - రూపాయల నగదు పురస్కారం ఇవ్వబడుతుంది.

**14. ప్రారంభించబడుతున్న సంవత్సరం:**

**2019**

**15. దరఖాస్తు ప్రక్రియల చివరి తేదిలు:**

దరఖాస్తు పత్రాల సమర్పణకి చివరి తేది : **మార్చి 13, 2025**
(సహా పరిశోధనా సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం)
దరఖాస్తు పత్రాల పరిశీలన మరియు ఎంపికకు చివరి తేది : **మార్చి 18, 2025**
(విశ్వవిద్యాలయం చే నియమింపబడ్డ స్థాయి సంఘం ద్వారా)